News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in


# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :152 | ఖమ్మం | గురువారం, జూలై 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## జైల్లో నాకేం జరిగిన మునీరే కారణం..
## టెర్రరిస్ట్ కంటే ఘోరంగా చూస్తున్నరు



ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్?పై సంచలన ఆరోపణలు చేశారు. పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్.. జైల్లో తనకు ఏదైనా హాని జరిగితే దానికి పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీరే కారణమని ఆరోపించారు. దానికి అతడే బాధ్యత వహించాలన్నారు. ఈ మేరకు పీటీఐ పార్టీ కార్యకర్తలకు కీలక పిలుపునిచ్చారు ఇమ్రాన్. "జైలులో తనకు ఏదైనా హాని జరిగితే దానికి ఆర్మీ చీఫ్ మునీర్?ను నేరుగా జవాబుదారీగా ఉంచాలని పార్టీ కార్యకర్తలను స్పష్టంగా ఆదేశిస్తున్నా. జైలు జీవితాన్ని

వివరాలు 2లో..

## పిల్లలకు హిందీ కంటే ఇంగ్లీష్
## నేర్చుకోవడం ముఖ్యం



హిందీ భాషపై అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం ముదురుతున్న క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత జగన్. పిల్లలకు హిందీ నేర్చుకోవడం కంటే ఇంగ్లీష్ నేర్చుకోవడం ముఖ్యమని అన్నారు. భాషగా హిందీ నేర్చుకోవడం అవసరమే కానీ.. విద్య మాత్రం ఇంగ్లీష్ మీడియంలోనే ఉండాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియంలో లాంగ్వేజ్ 1, లాంగ్వేజ్ 2, లాంగ్వేజ్ 3, కింద మాతృభాషతో పాటు హిందీ నేర్చుకునే అవకాశం కల్పించాలని అన్నారు జగన్. హిందీ భాషపై కేంద్ర,

వివరాలు 2లో..

## బనకచర్ల కడతామని ఏపీ చెప్పలేదు..
## ఆపమని మేము అడగలేదు

- బనకచర్ల విషయం చర్చకు రాలేదు
- చంద్రబాబుతో భేటీ అనంతరం మీడియాతో రేవంత్ రెడ్డి!
- బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
- కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ: ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్ కడతామని ఏపీ చెప్పలేదు.. ఆపమని మేము అడగలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, వాటాలు, అనుమతులు, కొత్త ప్రాజెక్టుల అంశంపై కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో బుధవారం (జూలై 16) కీలక సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు హాజరయ్యారు. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో బనకచర్ల అంశమే చర్చకు రాలేదని.. అసలు అజెండాలోనే బనకచర్ల ప్రాజెక్ట్ లేదన్నారు సీఎం రేవంత్. బనకచర్లపై కేంద్ర ప్రభుత్వ సంస్థలే అభ్యంతరాలు చెప్పాయని గుర్తు చేశారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని.. ఇన్ఫార్మల్ మీటింగ్ మాత్రమేనన్నారు. ఈ భేటీలో కేంద్రం ఎజెండా ఏం లేదని.. ఒక ప్లాట్?ఫార్మ్?లా కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేసిందని క్లారిటీ ఇచ్చారు. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా, గోదావరి జలాల వివాద పరిష్కారం కోసం కమిటీ వేయాలని నిర్ణయించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర, సాంకేతిక నిపుణులు ఈ కమిటీలో ఉంటారని చెప్పారు. ఆఫీసర్లతో పరిష్కారం కానీ అంశాలపై సీఎంల స్థాయి భేటీలో చర్చిస్తామన్నారు. కొత్త, పాత ప్రాజెక్టులు అంశాలు ఈ కమిటీ ముందుకు చర్చకు వస్తాయని..

వివరాలు 2లో..




# తెలంగాణకు గోదావరి బోర్డు..
# ఏపీకి కృష్ణా బోర్డు

## కేంద్ర జలశక్తి సమావేశంలో కీలక నిర్ణయాలు

- హస్తినలో ముగిసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం
- జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశం
- దాదాపు గంటన్నర పాటు సమావేశం
- కేంద్రం ఎదుట వాదనలు వినిపించిన ఇరు రాష్ట్రాలు



న్యూఢిల్లీ: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, వాటాలు, అనుమతులు, కొత్త ప్రాజెక్టుల అంశంపై కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో బుధవారం (జూలై 16) కీలక సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి పాటిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు హాజరయ్యారు. వీరితో పాటు తెలంగాణ, ఏపీ ఇరిగేషన్ మినిస్టర్స్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రామానాయుడు కూడా అటెండ్ అయ్యారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారం కోసం ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేయనుంది. కమిటీలో రాష్ట్ర, కేంద్ర అధికారులు, సాంకేతిక సభ్యులుగా ఉంటారు. 2025, జూలై 21 లోపు ఈ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులను

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పాలనలోనే
## మహిళా సంక్షేమం

- వాళ్లను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం: మంత్రి వివేక్
- గత ప్రభుత్వం మహిళలను పట్టించుకోలేదని ఫైర్
- మహిళల ఆర్థిక వృద్ధికి కృషి చేస్తున్నం: మంత్రి దామోదర
- సంగారెడ్డిలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు
- వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు

మహిళా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, వాళ్లను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నదని కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని,

వివరాలు 2లో..



## మంగళగిరిలో మరో
## 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు

- మంగళగిరిలో ఇళ్లులేని పేదలకు టిడ్కోఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తో పాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేశ్ సమీక్ష

వివరాలు 2లో..



## ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటున్నాం



- ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను కోర్టులు కూడా తప్పుపట్టాయన్న అనిత
- జగన్ మానవత్వం ఉన్న వ్యక్తిలా వ్యవహరించడం లేదని మండిపాటు
- సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని విమర్శ

వివరాలు 2లో..

## 48వ ఢిల్లీ పర్యటన
## గుట్టు రట్టయింది

### రేవంత్ రెడ్డి-చంద్రబాబు భేటీపై కేటీఆర్

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ
- ముసుగు వీడింది.. నిజం తేటతెల్లమయిందని కేటీఆర్ ట్వీట్
- తెలంగాణ వ్యతిరేకిని గెలిపించినందుకు ప్రజలకు బూడిద మిగులుతోందని హెచ్చరిక
- కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయిందన్న కేటీఆర్

వివరాలు 2లో..



## ఢిల్లీ భేటీ ఎజెండాలో మొదటి
## అంశమే గోదావరి-బనకచర్ల




- ఆ ముచ్చటే రాలేదని సీఎం రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారు
- తెలంగాణకు ద్రోహం చేస్తే సహించేది లేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

"తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు ఢిల్లీలో జరిపిన భేటీలో మొదటి అంశమే గోదావరి-బనకచర్ల. అసలు బనకచర్ల అంశం ఎజెండాలో లేనప్పుడు.. ఆపాలనే ముచ్చట రాదని సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మాత్రం బనకచర్లపై చర్చించామని, పరిష్కారం కోసం కమిటీ వేశామని అంటున్నారు. మరి ముఖ్యమంత్రి అవాస్తవాలు మాట్లాడవచ్చా? రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. ఏపీకి, చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకు కాదు. అబద్ధాలు చెప్పినందుకు రాష్ట్ర ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ప్రయోజనాలకు ద్రోహం చేస్తే సహించేది లేదు" అని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.

వివరాలు 2లో..

## నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?:
## జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్



- జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్న నాదెండ్ల
- జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని హితవు

వివరాలు 2లో..

## టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్
## అంగీకరించింది

### తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- రిజర్వాయర్లు, కెనాళ్ల వద్ద టెలీమెట్రీలు ఏర్పాటు చేస్తామని ఏపీ చెప్పిందని వెల్లడి
- యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తామని చెప్పిందన్న మంత్రి
- గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని విమర్శలు

వివరాలు 2లో..

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
గురువారం | తెలంగాణ
17 జూలై 2025
cknews@gmail.com

Follow:
@cknews

# బనకచర్ల కడతామని ఏపీ చెప్పలేదు.. ఆపమని మేము అడగలేదు

- మొదటి పేజి తరువాయి

కమిటీ సూచనల మేరకు తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో మేం చెప్పాల్సిన అభ్యంతరాలన్నీ చెప్పామని.. ఈ భేటీలో టెలిమెట్రీల ఏర్పాటుపైనే ప్రధానంగా చర్చ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తే ఏ రాష్ట్రం ఎన్ని నీళ్లు వాడుతుందో తెలిసిపోతుందన్నారు. ఈ మేరకు అన్ని పాయింట్ల వద్ద టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణ హక్కులను మాజీ సీఎం కేసీఆర్ ఏపీకి ధారాదత్తం చేశారని విమర్శించారు. తెలంగాణ హక్కులను తిరిగి సాధించుకునేందుకు మేం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గతంలో జరిగిన సమావేశాల్లో ఎలాంటి పరిష్కారం లభించలేదని.. కానీ ఇవాళ్టి సమావేశంలో నాలుగు అంశాలకు పరిష్కారం దొరికిందని తెలిపారు. కేంద్రం వ్యవహారశైలిపై

ప్రస్తుతానికి మాకు ఎలాంటి అనుమానం లేదన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదాలు లేకుండా సమస్యల పరిష్కారం చేయాలని మేం ప్రయత్నిస్తున్నామన్నారు.

# తెలంగాణకు గోదావరి బోర్డు.. ఏపీకి కృష్ణా బోర్డు

- మొదటి పేజి తరువాయి

తక్షణమే చేపట్టాలని ఇరు రాష్ట్రాల సీఎంలు నిర్ణయించారు. అలాగే, గోదావరి, కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డుల ఏర్పాటుపైన కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌లో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ), ఏపీ రాజధాని అమరావతిలో కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉంది. దీనిని అలాగే కొనసాగించనున్నారు. కేఆర్ఎంబీని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. అలాగే, రిజర్వాయర్ల వద్ద టెలీమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు. శ్రీశైలం ప్లంజ్?పూల్?ను మూసేయాలని కూడా ఈ మీటింగ్?లో నిర్ణయించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం కోసం అవసరమైతే మరోసారి భేటీ కావాలని నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణ ప్రజలకు మేము జవాబుదారీ

- మొదటి పేజి తరువాయి

ఏపీ కడుతున్న ప్రాజెక్టుల మీద మేము ఇప్పటికే ఫిర్యాదులు చేశాం. మా ఫిర్యాదుల మీద పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సీడబ్ల్యూసీ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు.. ఏపీ ప్రభుత్వానికి అభ్యంతరాలు చెప్పాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సంస్థలే.. అన్ని రకాల అభ్యంతరాలు లేవనెత్తాయి కాబట్టి సమావేశంలో ఆ అంశాలు ప్రస్తావనకు రాలేదు.

### ఇది తెలంగాణ విజయం

మొత్తం తెలంగాణ హక్కులను కేసీఆర్.. ఏపీకి ధారాదత్తం చేశారు. అన్యాయం చేశారు. వాటిని పరిష్కరించడానికి మేము విధి విధానాలను ముందుకు తీసుకొచ్చాం. ఇది తెలంగాణ రాష్ట్ర విజయం. ఎందుకంటే ఏపీ తనకు కేటాయించిన నీళ్ల కంటే ఎక్కువ వినియోగిస్తుందని మేము ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. టెలిమెట్రీల ఏర్పాటుకు ఏపీ అంగీకరించింది. శ్రీశైలం డ్యామ్ నిర్వహణకు, మరమ్మతులకు, రక్షణకు కూడా ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. ఇది కూడా తెలంగాణ ప్రభుత్వ విజయమే. దీర్ఘకాలిక పెండింగ్ అంశాలు గుర్తించడం కోసం కమిటీ ఏర్పాటుకు కూడా నిర్ణయం జరిగింది. గతంలో ఎపెక్స్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలయ్యాయా? పార్లమెంటులో చట్టం చేస్తేనే.. ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. అలా అనుమానించుకుంటూ పోతే ఏ అంశం పరిష్కారం కాదు. మేము నియమించిన కమిటీనే కదా.. ఆ కమిటీ సిఫార్సులను గౌరవిస్తాం. అంశాల వారీగా చర్చిస్తాం. తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. చర్చిస్తున్నప్పుడు.. పోరాడాల్సిన అవసరం ఏముంది? అవసరమైనప్పుడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కొట్లాడతాం. అందుకు సిద్ధంగానే ఉన్నాం” అని రేవంత్ అన్నారు.

నిధులు ఇచ్చినా, ఇవ్వకపోయినా అన్ని చోట్లా టెలిమెట్రీలు

“కృష్ణా జలాలలో.. ఏపీ ఎన్ని వినియోగిస్తుంది.. తెలంగాణ ఎన్ని వినియోగిస్తుందనేది గుర్తించడానికి, ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల లెక్కలు తేల్చేందుకు.. టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన సూచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కొన్నిచోట్ల టెలిమెట్రీలను ఏర్పాటుచేసింది. మిగిలిన అన్నిచోట్లా ఈ పరికరాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం నిధులు ఇచ్చినా, ఇవ్వకపోయినా.. తెలంగాణ ప్రభుత్వమే అన్నిచోట్లా టెలిమెట్రీ పరికరాలను యుద్ధప్రాతిపదికన పెట్టాలని నిర్ణయించాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో పాల్గొన్న అనంతరం బుధవారం ఒక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ మాట్లాడారు. “కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడం ఆహ్వానించదగిన పరిణామం. అన్ని సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. శ్రీశైలం డ్యామ్‌లో కొన్ని ప్రమాదకరమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. తక్షణం మరమ్మతులు చేయాలని ఎన్డీఎస్ఏ సహా పలు సంస్థలు ఇచ్చిన నివేదికల్లోని అంశాలను భారత, ఏపీ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాం. శ్రీశైలం ప్రాజెక్టుకు మరమ్మతులు, రక్షణ, నిర్వహణలకు సంబంధించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. ఏపీ పునర్విభజన చట్టంలో ఉన్నట్లుగా.. 2020లో ఎపెక్స్ కౌన్సిల్‌లో అప్పటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం.. గోదావరి బోర్డు హైదరాబాద్‌లో.. కృష్ణా బోర్డు ఏపీలో ఏర్పాటుకు తుది నిర్ణయం జరిగింది. ఇరు రాష్ట్రాల్లో గోదావరి, కృష్ణా నదులపై ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను గుర్తించడానికి, చర్చించడానికి, పరిష్కారానికి సీనియర్ అధికారులు, ఇంజినీర్లు, నిపుణులతో కమిటీని వారం రోజుల్లో నియమించాలని నిర్ణయించాం. గోదావరి నది, దాని ఉపనదులు.. కృష్ణా నది, దాని ఉపనదులకు సంబంధించి అన్నీ చర్చకు వస్తాయి. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులు, ఇప్పుడున్న ప్రాజెక్టుల్లో నిర్వహణలో అంశాలు, అభ్యంతరం ఉన్న ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, అనుమతులు.. అన్నీ ప్రస్తావనకు వస్తాయి. వీటన్నింటిపై 30 రోజుల్లో మన తరఫున అధికారులు, ఇంజినీర్లు, నిపుణులు కమిటీ గుర్తించి చర్చకు తీసుకొస్తారు. ఆ కమిటీలో చర్చించిన తర్వాత.. ముఖ్యమంత్రుల స్థాయిలో మరోసారి భేటీ అయి చర్చించుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ సమావేశంలో కేవలం పెండింగ్ అంశాలపై మాత్రమే చర్చించాం. ముందు సమస్యలను గుర్తించాలని నిర్ణయించాం. ఆ తర్వాత పరిష్కారంపై చర్చిస్తాం” అని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, కె.రఘువీర్‌రెడ్డి, వంశీకృష్ణ, అభిషేక్ మను సింఘ్వీ, మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కడియం కావ్య, బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే మహిళా సంక్షేమం

- మొదటి పేజి తరువాయి

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫస్ట్? పెట్రోల్ పంపు సంగారెడ్డిలోనే ఏర్పాటు చేశామన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అయిన వివేక్ వెంకటస్వామి.. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వివేక్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లపాటు మహిళలను మోసం చేసిందని మండిపడ్డారు. “బీఆర్ఎస్ హయాంలో డబుల్?బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి, మాయమాటలతో కాలం వెళ్లదీశారు. ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదు. కానీ మా ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. బీఆర్ఎస్?పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కానీ మేం ఒక్క సంగారెడ్డి జిల్లాలోనే 13 వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేశాం. బీఆర్ఎస్?విధానాల వల్ల రాష్ట్రం అప్పుల పాలైనప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఇప్పటికే 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఫ్రీ బస్, సన్న బియ్యం పంపిణీ తదితర హామీలు అమలు చేశాం” అని చెప్పారు.

మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ: దామోదర

వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పటి నుంచే మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ కృషి చేస్తున్నదని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. “మహిళల సంక్షేమం

కోసం మా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు వ్యవసాయంలో ఉపయోగించే డ్రోన్ల పంపిణీ, డ్రైవింగ్ శిక్షణ లాంటి కార్యక్రమాలు చేపట్టాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫయీమ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోశ్?పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

# జైల్లో నాకేం జరిగిన మునీరే కారణం.. టెర్రరిస్ట్ కంటే ఘోరంగా చూస్తున్నరు

- మొదటి పేజి తరువాయి

గడపడానికి సిద్ధంగా ఉన్నాను కానీ ఎప్పటికీ నిరంకుశత్వానికి తలొగ్గను” అని పేర్కొన్నారు ఇమ్రాన్. ఇమ్రాన్ ఖాన్?ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2025, ఆగస్ట్ 5 నుంచి దేశవ్యాప్త నిరసనలకు పీటీఐ సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ప్రతి పార్టీ సభ్యుడు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఈ నిరసనలో చేరాలని ఇమ్రాన్ విజ్ఞప్తి చేశారు.

నా సందేశాలను సోషల్ మీడియాలో రీట్వీట్ చేసి నా గొంతును విస్తృతం చేయండని పిలుపునిచ్చారు. ఇక జైల్లో తన భార్య బుష్రా బీబీ, తన పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న సైనిక అధికారి జైలులో వీఐపీ ట్రీట్మెంట్ అనుభవిస్తున్నాడు. దోషులుగా తేలిన ఉగ్రవాదుల కంటే కూడా తనను దారుణంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వాళ్లు ఎన్ని అణిచివేతలకు గురిచేసిన నేను మాత్రం తలవంచలేదు.. ఎప్పటికీ తలవంచబోనని తేల్చి చెప్పారు.

తన భార్య సెల్?లోని టీవీని కూడా ఆపేశారని. జైల్లో మా ఇద్దరికీ అన్ని ప్రాథమిక హక్కులు నిలిపేశారని ఆరోపించారు. జైలు సూపరింటెండెంట్ ఆర్మీ జనరల్ అసిమ్ మునీర్ ఆదేశాల మేరకు పని చేస్తున్నాడని ఆరోపణలు చేశారు. తన పదవీకాలంలో అసిమ్ మునీర్?ను ఐఎస్ఐ చీఫ్ పదవి నుంచి తొలగించినప్పుడు అతడు తన భార్య ద్వారా లాబీయింగ్ చేయాలని ప్రయత్నించాడు. కానీ అసిమ్ మునీర్?ను కలవడానికి ఆమె తీవ్రంగా నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి తన భార్యపై అసిమ్ మునీర్ వ్యక్తిగత కక్ష పెంచుకున్నాడని ఇమ్రాన్ పేర్కొన్నాడు. పంజాబ్ సీఎం మరియం నవాజ్, మంత్రి మొహ్సిన్ నఖ్వీ గత రెండేళ్లుగా పంజాబ్?లో నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని ఫైర్ అయ్యారు.

# నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?: జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహా రాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై

తీవ్ర విమర్శలు గుప్పించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతూ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. “రైతుల కోసం మీరు ఏం చేశారో చర్చకు సిద్ధమా?” అని ఆయన జగన్‌కు సవాల్ విసిరారు.

మంత్రి మనోహర్ మాట్లాడుతూ, జగన్ ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని, ప్రజలు ఐదేళ్లకు ఒకసారి అధికారం ఇస్తారని జగన్ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గుంతలు కూడా పూడ్చలేకపోయిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మ ఒడి వంటి హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు.

### రైతులకు మద్దతు

జగన్ పాలనలో రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు ఎగ్గొట్టారని, గోదావరి జిల్లాలో క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నరకం చూపించారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.12,857 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసిందని, ఇందులో రూ.12,000 కోట్లు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కొంత ఆలస్యంతో రూ.1,000 కోట్లు 40 రోజుల్లో జమ చేశామన్నారు. జగన్ ఈ విషయంలో అవగాహన పెంచుకోవాలని, గూగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచారం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.

### జగన్ పర్యటనలపై విమర్శలు

జగన్ బెంగళూరు

నుంచి పనిచేస్తూ, నెలకు ఒకసారి రాష్ట్రానికి వచ్చి పర్యటనల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

చిత్తూరు జిల్లా పర్యటనలో రాజకీయ లబ్ధి కోసం సమాజంలో చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ పాలన ప్రజలకు నచ్చకే 11 సీట్లకు పరిమితమయ్యారని, ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు.

## 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. “ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయింది.. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది” అంటూ ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేశారు.“తెలంగాణ వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి... బూడిద తెలంగాణ ప్రజలకి!” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇరు రాష్ట్రాల సమావేశంలో బనకచర్ల గురించి చర్చకు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుకాయించారని ఆరోపించారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పటం కోసమే రేవంత్ రెడ్డి గద్దెనెక్కారా? అని నిలదీశారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.“కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో ఈరోజుతో తేలిపోయింది.

నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి సరిహద్దులు చెరిపేయి. అప్పుడు తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!” అని రాసుకొచ్చారు.

ఒక్క మాట గుర్తు పెట్టుకో... ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావని హెచ్చరించారు. “ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతాం!” అని హెచ్చరించారు.

## టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది

అన్ని రిజర్వాయర్లు, కాలువల వద్ద టెలీమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన టెలిమెట్రీలను ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు.కృష్ణా నదీ జలాల వినియోగం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని, కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని ఆయన తెలిపారు. టెలిమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

# పిల్లలకు హిందీ కంటే ఇంగ్లీష్ నేర్చుకోవడం ముఖ్యం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం నెలకొన్న క్రమంలో జగన్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ఇదిలా ఉండగా బుధవారం ( జులై 16 ) తాడేపల్లిలోని పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన జగన్ సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. భయానక వాతావరణం నెలకొందని అన్నారు. చంద్రబాబు తప్పుడు సంప్రదాయానికి తెర తీశారని.. తప్పుడు కేసులు పెట్టి తమ పార్టీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని అన్నారు జగన్. రేపటి రోజున మీరు కుర్చీ దిగి మేము ఎక్కుతామని అన్నారు. ఈ సారి మావాళ్లు నేను చెప్పినా వినరని అన్నారు జగన్.దెబ్బతిన్న వైసీపీ నేతలంతా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిచర్య చేపడితే మీ పరిస్థితి ఏంటని అన్నారు జగన్. చంద్రబాబు వేసిన విత్తనమే రేపటి రోజున చెట్టు అవుతుందని.. తాము అధికారంలోకి వచ్చాక ప్రతిచర్య తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు జగన్. రాష్ట్రంలో చట్టాలు ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఏపీలో ఒక్కటే ప్రతిపక్ష పార్టీ ఉందని.. మిగతా ప్రధాన పార్టీలన్నీ టీడీపీతో అధికారాన్ని పంచుకుంటున్నాయని అన్నారు.

# ఢిల్లీ భేటీ ఎజెండాలో మొదటి అంశమే గోదావరి-బనకచర్ల

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో కలిసి బుధవారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “బనకచర్లపై సమావేశం పెడితే.. ఢిల్లీకి వెళ్లబోమని లీకులిచ్చిన రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లారు? అర్ధరాత్రి జరిగిన చీకటి ఒప్పందం ఏమిటి? గోదావరి–బనకచర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం సమావేశం పెట్టడం తప్పు. సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్టు అథారిటీలు బనకచర్ల ప్రీ ఫీజిబిలిటి రిపోర్టును తిరస్కరించాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తిరస్కరించాక.. కేంద్రం ఎలా సమావేశం ఏర్పాటు చేసింది? కమిటీ ఏర్పాటుపై రేవంత్ సంతకం ఎందుకు పెట్టారు? మొన్నటి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదు. రేవంత్ పోరాటం ఎవరి మీద? తెలంగాణ సాధించిన కేసీఆర్‌పైనా? తెలంగాణకు మోసం చేస్తున్న చంద్రబాబుపైనా? రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ పాలన కాదు... భాజపా, తెదేపాల రిమోట్ పాలన. భాజపా, కాంగ్రెస్‌లు తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయి. టెలిమెట్రీలు కొత్తగా పెట్టేదేముంది? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు వరకు భారత రాష్ట్ర సమితి హయాంలోనే పెట్టారు. బనకచర్లకు భారత రాష్ట్ర సమితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోదు” అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటున్నాం

వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని మండిపడ్డారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలను, రౌడీషీటర్లను జగన్ పరామర్శిస్తున్నారని చెప్పారు. జగన్ పర్యటనల్లో ఒకసారి తలకాయను, మరోసారి మామిడికాయలను తొక్కించారని అన్నారు. రప్పా రప్పా నరుకుతామని అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు.

## మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు


మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఈ రోజు ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పస్పరి పావనిని నేనున్నా అంటూ పరామర్శించిన హరిదీప్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కారోబార్ నోముల స్వామి కూతురు వస్పరి పావని చాలా రోజులుగా డయాలసిస్ తో బాధపడుతుంది . తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించి తనకు ఆర్థిక సాయం అందజేసిన మలిదశ ఉద్యమకారులు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి గారు . అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ బి.ఆర్.ఎస్ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవ గుణం దేవుని వరం నిరుపేద ప్రజలకు పెద్దన, యువ నాయకుడు శ్రీకాంత్



**జులై 17 (సీ కే న్యూస్) చేగుంట :**నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన ఈరపట్నం రాములు మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు,ఈ కార్యక్రమంలో తీయేటి రాధాకృష్ణ, కురుమ కుమార్, శివుడు ,ప్రశాంత్ ,సురేష్ ,ఐలయ్య ,సందీప్ ,మద్దు రాజశేఖర్, ఇరపట్నం రాములు, ఎల్లం,మాదాపురం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరాని కి 20 రూ" ప్రీమియం తో 2లక్షల ప్రమాద భీమా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 16,**సుజాతనగర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నివాసులైన బానోతు జైత్రం, కునుషోత హత్తి రామ్ లు ఇటీవల మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పి ఎం జె జె బి వై ) పథకం క్రింద రెండు లక్షల రూపాయిల చెక్కుల ను భద్రాద్రి కొత్తగూడెం ఎల్.డి. ఎం. రామిరెడ్డి మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీరాజు , అశోక్ చక్రవర్తి అందించారు.

ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ (పి ఎం జె జె బి వై ) మరియు పి ఎం ఎస్ బి వై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిల తో జీవిత బీమా మరియు 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు మరియు పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం పొందవచ్చని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ లో అవగాహన మరియు ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ప్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ మరియు సి. యస్. పి లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

- సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్.
- అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డైరక్టర్ (పా) గౌతమ్ పొట్రు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 16,**
సింగరేణి భవన్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి బుధవారం సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ ఛైర్మన్ %ు% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మరియు డైరక్టర్ (పా)గౌతమ్ పొట్రు సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, మరియు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమం గా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు మరియు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదు అని చెప్పారు.

ఈ సమీక్షా సమావేశం లో సింగరేణి భవన్ నుండి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, సింగరేణి ప్రధాన కార్యలయం నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు తో పాటు జిఎం (సి డి ఎన్), ఈ డి (కోల్ మూవ్మెంట్) ఎస్ డి ఎం. సుభాని, జిఎం(పర్సనల్) ఇర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిక్ట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు, ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు మరియు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్) జూలై 16,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం లో భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం 117 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాని కి సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చుంచుపల్లి డిటి వినాయశీల కొత్తగూడెం డిటి అంజాద్ లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బుధవారం జరిగిన బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతుల కు సుజాతనగర్ చుంచుపల్లి మండల సంబంధించి బిఎల్వోలు 50 మందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది కొత్తగూడెం నియోజకవర్గంలలో ఉన్న బిఎల్ఓ లకు నాలుగు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈరోజు చుంచుపల్లి సుజాతనగర్ మండలాల బి ఎల్ ఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి 100 పర్సెంట్ ప్యూరిఫై చేసి స్వచ్ఛమైన ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని ఈరోజు బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చుంచుపల్లి డిటి వినాయశీల కొత్తగూడెం డిటి అంజాద్ పాషా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి పల్లి కాలువ పనులు పూర్తి చేయాలి.

- పనులు వచ్చే వానకాలం వరకు పూర్తి కావాలి.
- ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జులై 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ధర్మారెడ్డి కాలువ పనులను త్వరగా పూర్తిచేయాలని గోకారం చెరువు వద్ద ధర్మారెడ్డి పెల్లి కాలువ పనులను పరిశీలిస్తూ అధికారులతో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.

కాలువ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందే విధంగా చర్య తీసుకోవాలని, గత పాలకులు పట్టించుకోలేని పాపానికి ఇక్కడి రైతులు చాలా నష్టపోయారని, ధర్మరెడ్డిపెల్లి కాలువ వెడల్పు లేనందున చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, ఇప్పుడు దాదాపు 350 క్యూసెక్కుల నీళ్లు ప్రవహించేటట్లు కాలువను ఏర్పాటును చేస్తున్నామని, ఇది ఇందిరమ్మ రాజ్యం అని రైతులు ఎవరు అధైర్య పడవదని ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వమని, నిన్న మొన్నటి వరకు కంటే పది రేట్లు ఎక్కువ వచ్చే కాలువను ఏర్పాటు చేసి దాదాపు ఈ కాలువ 12 కిలోమీటర్ల వరకు విస్తరింప చేస్తున్నామని,ఈ కాల్వ ద్వారా గోకారం నుండి నార్కెట్పల్లి మండలం లింగోటం వరకు విస్తరించి ఉంటుందని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల నాయకులు యుగంధర్ రెడ్డి కూలిపేమల్లేశం బద్దం సంజీవరెడ్డి ఈతాప రాములు రేఖల ప్రభాకర్ గుండు దానయ్య నూతి రమేష్ పులిపల్పుల రాములు చెరుకుశివయ్య పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య కాసుల వెంకన్న గరిసె రవి పలుసం సతీష్ గౌడ్ వంగాల వెంకన్న మామిడి సత్తిరెడ్డి మామిడి నరేందర్ రెడ్డి గంగ దారి పాండు శ్రీధర్ రెడ్డి జడిగి మల్లేశం పబ్బు ఎల్లయ్య ఉక్కుర్తి స్వామి బాతరాజు నరసింహ తుమ్మల శ్రీను చిట్టేడి జనార్ధన్ రెడ్డి మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు,

## ఎరుకల హక్కుల పోరాట సమితికి 30 వేల రూపాయలు విరాళం అందజేత.


- 29 ఆవిర్భావ సభ ఎమ్మెల్యే సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ.
- స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.

భువనగిరి శాసనసభ్యులు స్థానిక ఎమ్మెల్యే కుంభ %శ్రీ%అనిల్ కుమార్ రెడ్డి,ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి సమక్షంలోసుందరయ్య విజ్ఞాన భవనం హైదరాబాదులో ఆగస్టు 3న మీటింగ్ మరియు 29వ ఆవిర్భావ దినోత్సవంకు తన వంతు సహాయంగా 30000 రూపాయలు మండల అధ్యక్షులు ఉండాడు ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బొలుగుల నరసింహకు అందజేసినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సహదేవు, చెరుకు శివయ్య గౌడ్ పాశం స్వామి పాశం సత్తిరెడ్డి వెంకన్న కార్యదర్శి ఉండాడి సాయి కోశాధికారి బొలుగుల శ్రీను కుల పెద్దలు బుడ్డ మల్లయ్య బొలుగుల శ్రీను మానుపాటి లక్ష్మయ్య బోలుగులచిన్న నర్సింహా బొలుగుల పద్మ కోనేరు సరిత ఉండాడి బుచ్చమ్మ ఉండాడి యాదగిరి పాల్గొన్నారు.

## భువనగిరి బైపాస్ లో మినర్వా కాఫీ బ్లూ ఫాక్స్ హెూటల్ ప్రారంభం.



ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 16..**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా లో మినర్వా కాపీ బ్లూ ఫాక్స్ హెూటల్ ఓపెనింగ్ ను ప్రారంభించిన, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శాలువాతో సన్మానం చేసినారు, ఈ కార్యక్రమంలో అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి.

- విద్యా శాఖ మంత్రి ని వెంటనే కేటాయించాలి.
- విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి.
- జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ఎప్పటికప్పుడు రీవ్యు చేసేందుకు రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ కు నేటికీ విద్యా శాఖ మంత్రి ని కేటాయించపోవాడం సిగ్గుచేటునని హెద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు విద్యా రంగం పై సమీక్షించెందుకు విద్యా శాఖ కు మంత్రి ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన శాఖ లో విద్యా శాఖ ఒకటి అటువంటి విద్యా శాఖ కు మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సులో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం లో నెలకొన్న విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ సంతోష్ సతీష్ ప్రభాస్ ఉమా పద్మావతి శ్రీలక్ష్మి జస్మిక జ్ఞాతిక సుధారాణి సానియా తదితరులు పాల్గొన్నారు..



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.




- ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..
- ఇందిరమ్మ పాలన లో - పేదల ఆశలకు నిజమైన భరోసా..
- మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...
- ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 16,** అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .

గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డల కు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.

గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ. 2 లక్షలు, ప్రమాద మరణానికి రూ. 10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.

గత పాలనలో 18–60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15–65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డ బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

**మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది – అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ..**

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు.

ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు. ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు.

అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగ దారి ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన. స్థానిక ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గంగ దారి ఉపేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ముగ్గురు పిల్లలకు ధైర్యం చెప్పి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామ శాఖ ద్వారా అందజేసినారు,అదేవిధంగా మానవత్వంతో గంగ గారి ఉపేందర్ కుటుంబానికి ఏడవ తరగతి స్నేహితులు 32 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు, గంధ మల్ల నరసింహ గౌడ్ 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు, లింగరాజుపల్లి మాజీ సర్పంచ్ గంధ మల్ల దానయ్య మాధవి గౌడ్ ?10000 వేల రూపాయలు ఉపేందర్ కుటుంబాన్నికి సహాయంచేసినారు, ఆదర్శ యూత్ ఎస్సీ కాలనీ వాసులు 9500 రూపాయలు సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన అధికారులను కక్షపూరితంగా ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు

లంబాడీల ఐక్యవేదిక (LIVE)




**సికే న్యూస్ ప్రతినిధి** ఉస్మానియా యూనివర్సిటీ "లంబాడీలా ఐక్యవేదిక విద్యార్థి ఓయూ విభాగం నాయకులు రాజేశ్ చౌహన్ మాట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రంలో గిరిజన అధికారులపై / ఉద్యోగులపై ఉద్దేశపూర్వక దాడులు, కుల వివక్ష, అగ్రవర్ణాల ఆహంకారంతో గిరిజన అధికారులను వేధించటం సరైంది కాదని అలాంటి వారు ఎంతటి వారైనా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని లంబాడీల ఐక్యవేదిక ద్వారా హెచ్చరించారు . ఈరోజు లంబాడీల ఐక్యవేదిక విద్యార్థి విభాగం ద్వారా ఉస్మానియ యూనివర్సిటీ పోలీస్ స్టేటషన్ లో గిరిజన బంజారా అధికారి అయిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ %×=ా% గారిపై ఉద్దేశపూర్వకంగా కుట్రతో దుష్ప్రచారం చేస్తు మానసిక ఇబ్బందులను గురిచేయడం సరికాదని, అలాంటి వారిని చట్ట ప్రకారం కటినంగా శిక్షించాలని లంబాడీల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఇలా మా గిరిజన అధికారులను కావాలని కొందరు కుల వివక్ష చూపుతూ దుష్ప్రచారం చేయటం, ఇబ్బందులకు చేస్తున్న వారిపై %ాజ/ూ% అట్రాసిటీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలనీ లంబాడీల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. గిరిజలు ఉద్యోగస్థులను / అధికారులను ఎవరు ఇబ్బందులకు గురిచేసిన హింసించే లేదని, ఎంతటి వారియిన చటపరమైన చర్యలు తీసుకోవలి అని ఉస్మానియ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ %జ×% కి పిర్యాదు చేయడం

జరిగింది. ఈ కారియక్రమం లొ ఉస్మానియా %ూష్ట్రు% స్కాలర్ లక్ష్మణ్నాయక్, శుధాకర్ నాయక్, లైవ్ రాష్ట్ర కారియదర్శి రాజేష్ చౌహన్, ఓయూ సెక్రటరీ ప్రవీణ్ నాయక్, పృథ్వి రాజ్, సందీప్ నాయక్, మనోజ్ కుమార్, రాజేష్ నాయక్, చందు నాయక్ తుదితులు పాలుగోన్నారు .

# భద్రాచలంలో బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు.

## శిక్షణ తరగతులు నిర్వహించిన ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూలై 16,** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు మంగళవారం జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం 119 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు ప్రభుత్వ భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో దామోదర్ రావు మాట్లాడుతూ బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతులలో భద్రాచలం నియోజకవర్గంలలో ఉన్న బిఎల్ఓ లకు ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని మంగళవారం బిఎల్ఓ లకు శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గిర్ధవార్ బి నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి. మాధవి భద్రాచలం తాసిల్దార్ సిబ్బంది, భద్రాచలం బిఎల్ఓలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..



- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మెన్ ఎం కొదండారెడ్డి.
- యాచారం తహశీల్దారుతో ప్రత్యేక సమావేశం..

**యాచారం సి కే న్యూస్** భూ సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండి పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మెన్ ముదిరెడ్డి కోదండా రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు అయ్యప్పతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుండి పనిచేస్తుందని పెర్కోన్నారు. అధికారులు ఎల్ ఆర్ యూఫిని ప్రామాణికంగా తీసుకోవని తెలిపారు. అందులో అనేక తప్పులు జరిగాయని గుర్తు చేశారు. రైతుల పక్షపాతిగా కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రైతులను అదుకోవడానికి శత విధాలుగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రైతు వ్యవసాయ కమిటి సభ్యులు రైతులకు న్యాయం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. భూధాన భూముల సమస్యలను తక్షణ మే పరిష్కరించాలని కోరారు. రైతులకు రైతు బరోసా నకాలంలో అందుతున్నాయన్నారు. అర్హులైన రైతులకు ఋణ మాఫీ అంద జేశామని పెర్కోన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అంద జేస్తున్నామన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాపాలనను అంద జేస్తుందని తెలిపారు. ఇటివల జరిగిన రెవెన్యూ నడస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ వరంగా రైతు ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అధికారులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తెస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యాచారం తహశీల్దారు అయ్యప్ప. డిప్యూటి తహశీల్దారు కిర్తి సాగర్, అర్ ఐ లు రామ కృష్ణ, మురళి, కాంగ్రేస్ పార్టీ నాయకులు వుప్పల బాస్కర్ గుప్త, అరవిందు నా యక్, లక్ష్మిపతిగౌడ్, బందె రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు..

- ఆరుట్లలో చురుగ్గా కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలు..
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి..



ఇబ్రహీంపట్నం సి కే న్యూస్ ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి చేసిన రావుల మహేష్ తండ్రి వెంకటయ్య ఇల్లు నిర్మాణ పనులను ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార సురేష్, చిందం ఐలయ్య, ఆర్ల మల్లేష్, ఆర్ల శ్రీకాంత్, చీమర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీలో గూడూరు మండలానికి మరో ఇద్దరికి సీట్లు

గూడూరు సి కే న్యూస్ :గూడూరు మండల కేంద్రంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వేణు కుమార్ అయోధ్య పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కోరం కావ్యకు బాసర త్రిబుల్ ఐటీ సీట్లు
మంగళవారం ఆర్జీయూకేటీ బాసర విడుదల చేసిన రెండవ రౌండ్ సీట్ల కేటాయింపులో భాగంగా మండలంలోని సీట్లు లభించాయని ఎంఈఓ రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా సీట్లు పొందిన వేణుకుమార్ కావ్య లను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అర్జున్ రావు షాహిద్ అలీ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన..



యాచారం సి కే న్యూస్ యాచారం మండల పరిధిలోని కొరిమిద్ద తండా సమీపంలోని సర్వే నెంబర్ 311 లో గ్రీన్ ఫార్మటి ఫార్మాసిటీ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం బుధవారం మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజుతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి సునీతా రెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ గ్రామాల రైతులకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ స్టేషన్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగానే తల పరిశీలన చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే ఈ స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన విద్యాశాఖ అధికారి రవికుమార్



గూడూరు సి కే న్యూస్ గూడూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన నోటుబుక్కులు స్థానిక మండల విద్యావనుల కేంద్రానికి రావడం జరిగింది వాటిని బుధవారం రోజున ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అందించడం జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు నోటి పుస్తకాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలొ గూడూరు మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లోకేష్ యువగలం పాదయాత్ర హామీలు ఏమయ్యాయి...

- విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం....
- పి డి ఎస్ ఓ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు.




ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని,
విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని పి డి ఎస్ ఓ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు విమర్శించారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ(పిడిఎస్ ఓ) జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో వైయస్సార్ సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో విద్యాసంవత్సరం ప్రారంభమై జూన్ నెల ముగిసినప్పటికీ డిగ్రీ నోటిఫికేషన్ గురించి ఎలాంటి సమాచారం లేదని, కోవిడ్కు ముందు మే నెలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమై, జూన్ నెలలోపు పూర్తయ్యేదని, కోవిడ్-19 మహమ్మారి ఉదృతంగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ గందరగోళంగా సాగిన విషయం అందరికీ తెలిసిందనని,అయితే అనేక రాష్ట్రాలు విద్యాసంవత్సరాన్ని సర్దుబాటు చేసి, అడ్మిషన్లను సకాలంలో నిర్వహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్లో మాత్రం ఈ సమస్య ఇంకా కొనసాగుతోందని విమర్శించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లను ప్రారంభించాలన్నారు. అలాగే జాతీయ నూతన విద్యా విధానాన్ని 20-20 ను రద్దు చేయాలి అలాగే పాఠశాల మూడు నాలుగు ఐదు తరగతుల విలీనాన్ని మూసివేతను ఆపాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు,హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అలాగే పెండింగ్ లో ఉన్న 6,400 కోట్ల ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలి వైద్య విద్యను ప్రవేటికరించే జీవో నెంబర్ 107,108 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో పి డి ఎస్ ఓ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ తాలూకా అధ్యక్షుడు ఇమ్రాన్,నాయకులు, మహమ్మద్ రామ్, మల్లేష్ , రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.
- గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్.



సంగారెడ్డి జిల్లా, సి కే న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష అభిషేకం



శ్రీశైల దేవస్థానం సి కే న్యూస్ :లోక కళ్యాణం కోసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం
ఈరోజు(16.07.2025)
ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం, షష్టి తిది రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారీ సేవగా) నిర్వహించబడుతున్నాయి.
కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోక కళ్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తులగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రమణ్య స్వామి అనుగ్రహంతో శత్రు బాధలు, గ్రహ పీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని. పాడి సమృద్ధిగా ఉండాలని జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని. దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని. జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చక స్వాములు సంకల్పాన్ని పటించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది అనంతరం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం అర్చన తరువాత సుబ్రహ్మణ్య స్తోత్ర పారాయణాలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు. మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# యూరియా కొరత లేకుండా చూడండి.

- మండల అధ్యక్షులు బోడెద్దుల కిరణ్ కుమార్.



దేవనకొండ సి కే న్యూస్ మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారి ఉషారాణి కీ బిజెపి మండల అధ్యక్షుడు బొల్లెద్దుల కిరణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు జంగం వీరయ్య కోరారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో మండలంలో రైతులందరికీ యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని కొన్ని ఫర్టిలైజర్ షాపులు దగ్గరకు రైతులు వెళ్లగా షాపు యజమానులు యూరియా కావాలంటే మరియొక మందు తీసుకుంటేనే యూరియా ఇస్తామని అనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్ షాప్ లు వేరే మందు కొనకుండా యూరియా ఇవ్వమని రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అలాంటి షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పల్లె దొడ్డి రాముడు ,అలారుదిన్నె ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో పొగతాగడం, గుట్కాలు నమలడం నిషేధం.. ఎమ్మిగనూరు పట్టణ ఎస్ ఐ. మధుసూదన్ రెడ్డి.

ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ బహిరంగ ప్రదేశాలలో పొగతాగడం, గుట్కాలు నమలడం నిషేధమని ఎమ్మిగనూరు పట్టణ ఎస్ ఐ. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక వైఎస్సార్ సర్కిల్ నందు పట్టణ ఎస్ ఐ. మధుసూదన్ రెడ్డి తమ పోలీస్ సిబ్బంది బీరప్ప, నవాజ్, బసప్ప లతో కలిసి బహిరంగ ప్రదేశాలలో పొగ తాగుతున్న వారిని, గుట్కా నములుతున్న వారిని గుర్తించి, వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణ ఎస్ ఐ. మధుసూదన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో పొగతాగడం, గుట్కాలు నమలడం నిషేధమని,
అటువంటి వారికి అవగాహనా కల్పిస్తూ, వారికి జరిమానా విధించామని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధమని, మద్యం సేవించి వాహనాలు నడపడం నిషేధమని, ఇటీవల కాలంలో అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కోర్టు ఉత్తర్వులు మేరకు పదివేలు రూపాయలు భారీగా జరిమానా విధించడం
జరిగిందని తెలిపారు. కనుక ప్రజలందరూ అవగాహనా కలిగి అటువంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అలాగే తాగి వాహనాలు నడిపి మీ ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తీసుకొనిరావద్దని హెచ్చరించారు.

## నెక్స్ట్ పీఎం యోగీనా...అమిత్ షానా ?

కేవలం రెండు నెలలు మాత్రమే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వయసు 75 నిండుతాయి. సెప్టెంబర్ 17 కి ఆయన 76వ పడిలోకి ప్రవేశిస్తారు. అంటే ఇక్కడే ఇటీవలనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వార్తలు గుర్తుకు వస్తున్నాయి. ఏడున్నర పదుల వయసు నిండిన వారు రాజకీయాలకు దూరంగా ఉండాలంటూ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలే ఇటీవల చేశారు. ఆయన జనరల్ గా చేసినట్లు అనిపిస్తున్నా మోడీ 75 ఏళ్ళకు దగ్గరగా ఉండడంతో ఆయన మీదనే పరోక్షంగా వ్యాఖ్యలు చేశారా అన్న చర్చ సాగుతోంది. అంతే కాదు ఆర్ఎస్ఎస్ అంటేనే బీజేపీకి మార్గదర్శిగా ఉంటూ వస్తోంది. కాబట్టి ఎవరో కాదు ఏ పార్టీకో అంతకంటే కాదు బీజేపీకే అది కూడా మోడీకే సలహా ఇచ్చినట్లుగా ఉందని విశ్లేషణలు అయితే మొదలయ్యాయి.సరే బీజేపీకే మోడీకే ఈ కామెంట్స్ అని అనుకున్నపుడు మోడీ నిజంగా దానిని పాటించాలని అనుకున్నప్పుడు ఆయనే తప్పుకున్నపుడు బీజేపీలో మోడీ తర్వాత ప్రధానమంత్రి ఎవరు అన్నది మరో చర్చగా ఉంది. మోడీ తరువాత ప్రధాని పదవికి పోటీ పడే వారు ఎవరెవరు అంటే చాలా పేర్లు వినిపిస్తాయి.

అయితే బీజేపీది హిందూత్వ నినాదం. ఆర్ఎస్ఎస్ కూడా దానినే గట్టిగా ప్రచారం చేస్తూ ఉంటుంది. మరి ఆ వాదాన్ని ఏ రకమైన వివాదం లేకుండా జనంలోకి తీసుకుపోవడానికి ఒక పవర్ ఫుల్ ఇమేజ్ ఉన్న నాయకుడు కావాలి. ఒక వైపు నాయకుడిగా ఉంటూనే మరో వైపు బీజేపీ హిందూత్వను జనంలో పెట్టి ఆకట్టుకునే ఘన నేత ఎవరు అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు.అలా చూస్తే కనుక ఆర్ఎస్ఎస్ మదిలో మెదిలే ఒకే ఒక్క పేరు యోగి ఆదిత్యనాథ్ అని అంటున్నారు. ఆయన 2017లో ఉత్తరప్రదేశ్ లాంటి అతి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఎనిమిది ఏళ్ళుగా ఆయన సీఎంగానే ఉంటున్నారు. మరో రెండేళ్ళలో యూపీ ఎన్నికలు ఉన్నాయి. ఇక యోగీ యూపీ సీఎం అయ్యేంతవరకూ ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ ఆయన సీఎం అయ్యాక తనకంటూ ఒక ఇమేజ్ ని సొంతం చేసుకున్నారు. అంతే కాదు ఆయన యూపీలో తనదైన శైలిలో పాలన చేస్తున్నారు. కరడు కట్టిన హిందూత్వకు ఆయన ప్రతిరూపంగా కనిపిస్తారు. ఆయన హయాంలోనే యూపీలో అయోధ్యలో రామమందిరం సాధ్యపడింది. యోగీ బ్రహ్మచారి. సనాతన ధర్మ నిష్ఠా గరిష్టుడు. ఏ బాదరబందీ లేనివారు. తన సొంత కుటుంబాన్నే ఆయన రాజకీయాలకు అధికారానికీ దూరం ఉంచారు. ఇలా చూస్తే కనుక యోగీకి ఎన్నో ప్లస్ పాయింట్స్ కనిపిస్తాయి. మోడీ కనుక ప్రధాని పదవి నుంచి దిగిపోతే యోగీనే తరువాత పీఠం గా చేయాలని ఆర్ఎస్ఎస్ గట్టిగా తపన పడుతోంది అని ప్రచారంలో అయితే ఉంది. అయితే మోడీ కనుక అనివార్యంగా తన పదవి నుంచి తప్పుకుంటే కనుక తన వారసుడిగా అమిత్ షా పేరునే సూచిస్తారు అని అంటున్నారు. గత పదకొండేళ్లుగా చూస్తే కనుక బీజేపీలోనూ ప్రభుత్వంలోనూ మోడీ అమిత్ షాలదే పట్టు అన్నది కూడా చెబుతారు. అంతే కాదు మోడీ కంటే కూడా సంస్థాగతంగా అమిత్ షా పట్టు సాధించి ఉన్నారని అంటారు. బీజేపీలోనూ ప్రభుత్వంలోనూ అన్ని వ్యవహారాలూ అమిత్ షాయే దగ్గరుండి చూసుకుంటారు అని కూడా చెబుతారు. ఇదంతా మోడీ తర్వాత ఆయనే అని బలమైన సంకేతాలు ఇస్తున్నాయి. మోడీ అమిత్ షా ఇద్దరూ గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు. మోడీ దిగిపోతే అదే రాష్ట్రానికి చెందిన వారికే చాన్స్ దక్కాలని కూడా ఉంటుందని అంటారు. అంతే కాదు మొరార్జీ దేశాయ్ తరువాత దాదాపు నాలుగు దశాబ్దాల తరువాత గుజరాత్ నుంచి దేశానికి ప్రధాని అయ్యే చాన్స్ వచ్చింది. మళ్ళీ ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా ఉంటుంది కాబట్టి అమిత్ షానే ప్రకటించవచ్చు అన్నది కూడా మరో చర్చ. ఇక ప్రధాని పీఠానికి అతి సమీపంలో అమిత్ షా ఉన్నారని కూడా ఈ సందర్భంగా చెబుతారు. ఇక చూస్తే ఆర్ఎస్ఎస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అమిత్ షా ప్రధాని కావడానికి అంగీకరించదని కూడా అంటున్నారు. బీజేపీని వ్యక్తి పూజ నుంచి తిరిగి బయటకు తెచ్చి సంస్థాగతంగా బలోపేతం చేయాలని సిద్ధాంత పునాదుల మీదనే పార్టీని పునర్ నిర్మించాలని ఆర్ఎస్ఎస్ భావిస్తోంది అని అంటున్నారు. ఈ క్రమంలోనే యోగీకే ఆర్ఎస్ఎస్ జై కొడుతుందని ఆయనకే పట్టం కట్టాలని తన డిమాండ్ గా ముందు పెడుతుందని అంటున్నారు. అంటే మోడీ దిగిపోతే కనుక ఆర్ఎస్ఎస్ బీజేపీల మధ్య ఈ విషయంలో ఒక అభిప్రాయ భేదం అయితే రావచ్చు అని అంటున్నారు. బీజేపీలో ఆర్ఎస్ఎస్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో కూడా తాను కోరుకున్న వారిని ప్రధాని పీఠం మీద కూర్చోబెట్టే విషయంలో తెలుస్తుందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఆర్ ఎస్ ఎస్ మాత్రం భారీ వ్యూహంతోనే ఉందని చెబుతున్నారు. ఊరకే 75 ఏళ్ళకే తప్పుకోవాలని అనలేదని అంటారు. తిరిగి బీజేపీని పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని తాను అనుకున్న వారే ప్రధాని కావాలన్న సంఘ్ పంతం పట్టుదల ఎంతమేరకు నెగ్గుతుంది అన్నది రానున్న కాలమే తేల్చుతుంది అని అంటున్నారు.

## నారా లోకేష్ ట్వీట్ కు అలా స్పందించిన కర్ణాటక మంత్రి!



ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచీ రాష్ట్రానికి పెద్ద ఎత్తున దేశీయ, అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆయా సంస్థలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి వివరిస్తున్నారు. ఈ సమయంలో తాజాగా ఏరో స్పేస్ పరిశ్రమను ఏపీకి ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ చేసిన ట్వీట్ కు కర్ణాటక మంత్రి స్పందించారు.అవును... కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ప్రతిపాదిత ఏరోస్పేస్ పార్క్ కోసం దేవనహళ్లీ తాలుకాలో 1777 ఎకరాల వ్యవసాయ భూములను సేకరించే ప్రతిపాదనను కర్నాటక ప్రభుత్వ విరమించుకుంటుందని.. సీఎం సిద్దరామయ్య ప్రకటించారు. దీంతో.. ఇది నిరసన తెలుపుతున్న రైతులకు పెద్ద ఉపశమనంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా స్పందించిన సీఎం సిద్ధరామయ్య... తాము భూసేకరణ ప్రక్రియను నిలిపివేశామని.. అయితే, కొంతమంది రైతులు స్వచ్ఛందంగా తమ భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని.. వారి నుంచి మాత్రమే ప్రభుత్వం భూములను సేకరిస్తుందని.. వారికి అధిక పరిహారంతోపాటు, డెవలపింగ్ చేసిన ప్లాట్ లను అందిస్తామని అన్నారు.ఈ విషయంపై స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేష్... ఈ విషయం తెలిసిన తర్వాత తనకు బాధగా ఉందని.. మీ కోసం తమ దగ్గర మంచి ఆలోచన ఉందని.. మీరు ఆంధ్రప్రదేశ్ వైపు ఎందుకు చూడకూడదు? అంటూ ఏరో స్పేస్ ఇండస్ట్రీని ప్రశ్నించారు. మీ కోసం మా వద్ద ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీ ఉందని ఎక్స్ వేదికగా తెలిపారు.ఇదే సమయంలో... అత్యుత్తమ ప్రోత్సాహకాలతో పాటు 8000 ఎకరాలకు పైగా భూమి సిద్ధంగా ఉందని చెబుతు... త్వరలో మిమ్మల్ని కలవాలని ఆశిస్తున్నట్లు ఏరో స్పేస్ ప్రతినిధులకు తెలిపారు! ఈ నేపథ్యంలోనే కర్ణాటక మంత్రి ఎంబీ పాటిల్ స్పందించారు. ఈ సందర్భంగా సుదీర్ఘ పోస్టు పెట్టారు.ఇందులో భాగంగా... కర్ణాటక భూమిని మాత్రమే అందించదని.. ఇది భారతదేశంలో నంబర్ 1 ఏరోస్పేస్ %డ% డిఫెన్స్ ఎకోసిస్టమ్ ను అందిస్తుందని.. తామంతా దశాబ్దాలుగా దేశంలోనే బలమైన ఏరోస్పేస్ స్థావరాన్ని నిర్మించామని.. భారతదేశ ఏరోస్పేస్ ఉత్పత్తిలో 65% తోడ్పడి జాతీయంగా, ప్రపంచవ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో నిలిచామని ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఇది భూమి గురించి మాత్రమే కాదని.. ఇది ప్రతిభ, ఆవిష్కరణ, నిరూపితమైన ఎకోసిస్టమ్ గురించని తెలిపారు. ఏమి చేయాలో, ఎప్పుడు చేయాలో, ఎలా చేయాలో మాకు తెలుసని.. ఏమీ జారిపోదని అన్నారు. %వి%1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను చేరుకున్న మొదటి రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి అవుతుందని స్పష్టం చేశారు.ఇదే సమయంలో... ఇది ఏరోస్పేస్ మాత్రమే కాదు.. అనేక కొత్త పరిశ్రమలు కర్ణాటకను ఎంచుకుంటూనే ఉన్నాయని తెలిపారు. వృద్ధి, కొత్త పెట్టుబడులు రెండింటికీ మద్దతు ఇవ్వడానికి అవసరమైన భూమి మరియు ఎకోసిస్టమ్ ను తాము ఎల్లప్పుడూ నిర్ధారిస్తామని అన్నారు. ఈ సందర్భంగా... ఏపీకి కూడా బెస్ట్ విషెస్ చెప్పారు.

## మా పోలీసులు.... కూటమి పోలీసులూ.... జగన్ కామెంట్స్ వైరల్!



తన ప్రభుత్వం హయాంలో పోలీసులు ప్రజలతో ఎంతో ఫ్రెండ్లీగా ఉండేవారని ప్రజలకు అనుకూలంగా పోలీసులు ఆ రోజు ఉన్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. ఆనాడు పోలీసులను ఉపయోగించి విపక్షాలను కట్టడి చేసే ప్రయత్నం చేయడం జరిగిందనే కదా అంతా మొత్తుకున్నారని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

ఏపీలో ఒక చెడు సంప్రదాయం అంటూ వచ్చిందంటే అది వైసీపీ హయాంలోనే కదా మొదలైంది అని గుర్తు చేస్తున్నారు. కూటమి ఏలుబడిలో పోలీసులు తమను తమ పార్టీ వారిని కట్టడి చేస్తున్నారు అని జగన్ విమర్శలు చేసే క్రమంలో తామేంతో మంచి పోలీసింగ్ వ్యవస్థను అందించామని చెప్పుకోవడం పట్ల ప్రతి విమర్శలు వస్తున్నాయి.

ఆనాడు పోలీసులు ప్రజల సమస్యలను సామరస్యంగా పరిష్కరించారాని అంతే కాక టీడీపీ జనసేన వంటి ప్రతిపక్ష పార్టీల సమస్యలను కూడా పరిష్కరించారని జగన్ చెప్పుకొచ్చారు. తమ హయాంలో పోలీసులు గర్వంగా గౌరవంగా పనిచేసారు అని జగన్ చెప్పారు. పోలీస్ వ్యవస్థలో సంస్కరణలు అమలు చేసామని అన్నారు అంతే కాదు స్పందన వంటి కార్యక్రమల ద్వారా పరిష్కారాలు చూపామని జగన్ చెప్పారు. ప్రతిపక్షాలకే ఎక్కువ న్యాయం చేశామని జగన్ అంటున్నారు.అయితే జగన్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విమర్శలకు దారితీస్తున్నాయి. నిజానికి వైసీపీ ఏలుబడిలోనే రాజకీయ నాయకులనే కాకుండా అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకోవడానికి పోలీసులను అధికారాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారని టీడీపీ, జనసేన వంటి ప్రతిపక్ష పార్టీలు తీవ్రమైన ఆరోపణలు చేశాయని పాత విషయాలను చాలా మంది నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా ఎత్తి చూపుతున్నారు.అంతే కాదు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అనేక సంఘటనల గురించి కూడా వారు ప్రస్తావిస్తున్నారు. విశాఖలో చూస్తే డాక్టర్ సుధాకర్‌ను అరెస్టు చేసిన తీరు వివాదాస్పదం అయిందని గుర్తు చేస్తున్నారు. అంతే కాకుండా ఆనాటి వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణం రాజును అరెస్టు చేసిన విధానం కానీ అదే విధంగా అనేక మంది టీడీపీ, జనసేన నాయకులు అరెస్టు చేసిన తీరు కానీ తలచుకున్న వారు ఏమి గర్వంగా నాడు పని చేయించారు అని ఎదురు ప్రశ్నిస్తున్నారు.జగన్ హయాంలో పోలీసులు ప్రజలకు అనుకూలంగా కాకుండా వైసీపీ తనకు అనుకూలంగా మార్చుకుందని కూడా నిందిస్తున్నారు. జగన్ తాజా ప్రకటనలు పాత విషయాలను వేరే విధంగా మార్చి చెప్పడమే అని అంటున్నారు. అలా చేసినా కూడా అవి మాసిపోవని అంటున్నారుఇక జగన్ కూటమి ప్రభుత్వం మీద పోలీసుల మీద తీవ్ర విమర్శలు అయితే చేశారు. కూటమి పాలనలో పోలీసులను ముందు పెట్టి తమను అణచేందుకు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో తాను చేసిన అనేక పర్యటనలో తన మీద తన పార్టీ కార్యకర్తల మీద కేసులు పెడుతూ భయానక వాతావరణ సృష్టిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు.చంద్రబాబుకు మూడ్ ఉంటేనే తనకు జెడ్ ప్లస్ సెక్యూరిటీ దక్కుతోందని లేకపోతే లేదని ఆయన విమర్శించారు. సత్తెనపల్లి, పొదిలి సహా తన పర్యటనలలో అల్లర్లు అలజడి సృష్టించాలని ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తన సభలకు జనాలు రావడం తాను ప్రజా సమస్యల మీద మాట్లాడడం కూటమి పెద్దలకు ఏమాత్రం నచ్చడం లేదని జగన్ అన్నారు ఇక గుంటూరు మిర్చియార్డులో తాను రైతులను పరామర్శిస్తే తనపైనే తిరిగి కేసులు పెట్టారని జగన్ విమర్శించారు.కూటమి పెద్దలు తమకు నచ్చని పోలీసు అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలా అనేక మంది అధికారులను ఖాళీగా కూర్చోబెట్టారని అన్నారు. ఈ అవమానాలు భరించలేక సిద్ధార్ధ్ కౌశల్ వంటి మంచి పోలీసు అధికారులు రాష్ట్రాన్ని వదిలి వెళ్ళిపోతున్నారని జగన్ అన్నారు. ఇక డీజీ స్థాయి అధికారులు అయిన పీఎస్ ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్, డీఐజీ విశాల్ గున్నీ లాంటి అధికారుల మీద తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు సస్పెండ్ చేస్తున్నారని జగన్ మండిపడ్డారు.తనకు అనుకూలంగా ఉన్న పోలీసు అధికారులను పెట్టుకుని అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. మద్యం ఇసుక బెల్ట్ షాపుల విషయంలో ఏమి జరిగినా ఒక గ్యాంగ్ ని పెట్టి మరీ వసూళ్ళు బెదిరింపులు వసూలు చేస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఏపీలో అక్రమ కలెక్షన్ జోరుగా సాగుతోందని పెదబాబు చినబాబు స్థాయిలోకి అందుతోందని అన్నారు.

## కంటికి కనిపించని అతిపెద్ద ఆన్ లైన్ చీకటి సామ్రాజ్యం గురించి తెలుసా?



మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు.. యాక్సెస్ చేయడం అందరివల్లా కాదు.. దీన్ని యాక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన బ్రౌజర్లు కావాలి.. గూగుల్, యాహూ, ఫైర్ ఫాక్స్ వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్లతో ఇది సాధ్యం కాదు.. తమ ఐడెంటిటీ గోప్యంగా, అజ్ఞాతంగా ఉండాలని కోరుకునేవారికిది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంద.. అదే ఆన్ లైన్ చీకటి సామ్రాజ్యం.. డార్క్ వెబ్.

అమెరికా నేవల్ రిసెర్చ్ లేబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వెర్షన్ తో 90ల్లోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్ వర్క్ లో ఎన్స్రెమ్మెస్ లను పొందుపరుస్తుంది. ఆన్ లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్ డైన్, ఆయన బృందం టోర్ ను రూపొందించింది.ఇది డేటాను ఎన్ క్రిప్ట్ చేయటం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ క్రమక్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవటం ఎక్కువైంది.. మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల వంటి పనులకు ఇది ప్రసిద్ధి చెందింది. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో డ్రలిగ్స్ అమ్ముతున్నందుకు గాను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఇది ఇలా పూర్తిగా డ్రలిగ్స్, సైబర్ నేరాలు, తుపాకుల అమ్మకాలు మొదలైన అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైనట్లుగా ఉన్నప్పటికీ... ఈ డార్క్ వెబ్ కొన్ని మంచి పనులకూ ఉపయోగపడుతోంది! ఇందులో భాగంగా.. గూఢచారులు, జర్నలిస్టులు మొదలైనవారు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి దీన్ని వాడుకుంటుంటారు.తమ డేటాను కాపాడుకోవటానికి కొన్ని ఆసుపత్రులు, ఇతర సంస్థలు సైతం దీన్ని వాడుకుంటున్నాయని చెబుతున్నారు. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఊతమిస్తోందని అంటున్నారు. ప్రధానంగా... డ్రలిగ్స్, దొంగ నోట్లు, మాల్వేర్ లావాదేవీలకు ఇక్కడ ఆస్కారం కల్పిస్తోంది.ఈ నేపథ్యంలోనే... ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలనూ ఓ కంట కనిపెడుతూనే ఉంటాయి. అయితే... అధునాతన ఎన్ క్రిప్షన్ పద్ధతుల మూలంగా నేరగాళ్లను గమనించటం ఇటీవల పెద్ద సమస్యగా నిలుస్తోందని అంటున్నారు. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు. వాస్తవానికి వెబ్ సైట్ లు సాధారణంగా “.కాం” మరియు “.ఆర్గ్” వంటి రిజిస్ట్రీ ఆపరేటర్ లతో లేబుల్ చేయబడతాయి. ప్రసిద్ధ సెర్చ్ ఇంజిన్ లతో సులభంగా గుర్తించబడతాయి. అతితే... ఈ డార్క్ వెబ్ లో వెబ్ సైట్లు “.ఆనియన్” డొమైన్లను వాడు కుంటాయి. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్ల ఇండెక్స్ లో ఇవి ఉండవు. సాధారణంగా ‘టోర్’ను డౌన్ లోడ్ చేసుకొని డార్క్ వెబ్ ను ఉపయోగించుకుంటారు. ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లను దారి మళ్లిస్తుంది. ఈ క్రమంలో ప్రతి దశలోనూ డేటాను రహస్య లిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్ లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు.

## బ్లడ్ మనీ వద్దు.. కేరళ నర్సు కేసులో ఊహించని ట్విస్ట్!



యెమెన్‌లో దోషిగా నిలిచిన కేరళ నర్సు నిమిష ప్రియ కేసు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఆమెకు విధించిన మరణశిక్ష నేడు అమలవ్వాల్సి ఉండగా, యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా ఆ శిక్షను వాయిదా వేసిన విషయం కాస్త ఊరటనిచ్చింది. అయితే, బాధిత కుటుంబం మాత్రం శిక్ష అమలే జరగాలని గట్టిగా అభిప్రాయపడుతోంది.

**బ్లడ్‌మనీని తిరస్కరించిన మృతుడి కుటుంబం**

యెమెన్ పౌరుడైన తలాల్ అదిబ్ మెహదిని హత్య చేసిన కేసులో నిమిష ప్రియకు శిక్ష విధించారు. ఈ శిక్ష నుంచి బయటపడేందుకు ఆమె కుటుంబం బ్లడ్‌మనీ (క్షమాధనం) కింద 1 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8.6 కోట్లు) చెల్లించేందుకు సిద్ధమైంది. అయితే, మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహది బ్లడ్‌మనీని తిరస్కరించారు. “నేరానికి క్షమాపణ ఉండదు, బ్లడ్‌మనీని మేము తిరస్కరిస్తున్నాం” అని స్పష్టం చేశారు. ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన ఆయన, “మధ్యవర్తిత్వాలు, ఒత్తిడులు కొత్తవి కావు. మేము ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు మా అభిప్రాయాన్ని మార్చవు. డబ్బుతో ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందే” అని తేల్చిచెప్పారు. అలాగే నిమిషను బాధితురాలిగా చూపించే ప్రయత్నాలను ఖండించారు.

**-భారత ప్రభుత్వం కృషి.. తాత్కాలిక ఊరట**

నిమిష ప్రియ మరణశిక్షను వాయిదా వేయించిన విషయం భారత విదేశాంగ శాఖ మంగళవారం స్పష్టం చేసింది. యెమెన్ జైలు అధికారులు, ప్రాసిక్యూషన్ కార్యాలయంతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి రావాలని కోరుతూ గత కొద్ది రోజులుగా యెమెన్ ప్రభుత్వంపై భారత్ ఒత్తిడి తెచ్చిందని పేర్కొంది.

**మతగురువు మౌనవాదం.. పరిష్కార మార్గం?**

ఈ కేసును పరిష్కరించేందుకు మతపరంగా కూడా ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రముఖ ముస్లిం మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ బాధిత కుటుంబాన్ని ఒప్పించే ప్రయత్నంలో ఉన్నారు. బ్లడ్‌మనీ తీసుకునేందుకు వారిని ఒప్పించాలన్న దిశగా చర్చలు కొనసాగుతున్నాయి. అయితే ఈ చర్చలు ఎంతవరకు ఫలిస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది. నిమిష ప్రియ జీవితం ఇప్పుడు యెమెన్ న్యాయవ్యవస్థ, మానవతా విలువల మధ్య జరుగుతున్న సంక్లిష్ట పరిస్థితిపై ఆధారపడిపోయింది. బాధిత కుటుంబం క్షమించకపోతే.. శిక్ష తప్పే అవకాశాలు కాస్త సంక్లిష్టంగా మారతాయి. మరోవైపు, మానవతా దృష్టితో నిమిషకు రెండో అవకాశం ఇవ్వాలన్న భావన కూడా పలు వర్గాల్లో ప్రతిధ్వనిస్తోంది. అయినా చట్టం, దయ మధ్య ఆఖరి నిర్ణయం ఎవరిది? అనేదే ఇప్పుడు అంతులేని చర్చకు దారి తీస్తోంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఆధ్యాత్మికం: మౌనమే విజయానికి కీలకం...


సరిగ్గా మాట్లాడటం ఎంత కష్టమో, మౌనంగా ఉండటమూ అంతే కష్టం. అది మనసుకు సంబంధించిన భాష. వాక్కు అసలు పలకకపోవడం మౌనం కాదు. వాక్కును నియంత్రించడం మౌనం. అది ఒక యోగం, ఒక యాగం, సకలభాషలూ సమ్మిళితమైన విశ్వభాష. మౌనంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. మౌనం చాలా శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగపడుతుంది. మాటల ద్వారా సాధించలేనిది మౌనం ద్వారా సాధించవచ్చు మౌనంగా ఉండటం వల్ల ఎదుటివారి మాటలు, భావాలు బాగా వినడానికి, అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అన్ని వైపుల నుంచీ సమున్నతమైన భావాలను, ఆలోచనలను ఆత్మీయంగా ఆహ్వానించమంటుంది రుగ్వేదం. అలా చేయాలంటే మౌనాన్ని ఆచరించడం ఎంతో ముఖ్యమని చాణక్యుడు చెబుతున్నారు. అలా మౌనంగా ఉన్నవాడే ఎప్పుడూ ప్రశాంతతను పొందగలడని ఆయన అంటున్నారు. మౌనంలో ఎంతో మహత్తరశక్తి ఉంది. మాట్లాడటం వెండి అయితే.. మౌనం బంగారం అంటారు. మితంగా మాట్లాడటమూ మౌనమే అని చెబుతోంది మహాభారతం. హితంగా, మితంగా మాట్లాడలేకపోతే మౌనమే మేలని విదురనీతి ద్వారా తెలుస్తోంది. మౌనం మాట్లాడినంత తీయగా ... మరే భాషా మాట్లాడలేదు. మాటలకు అందని కమ్మని భావాలు మౌన భాషకు ఉంటాయి. విమర్శలు వచ్చినప్పుడు వెంటనే ప్రతిస్పందించకుండా మౌనంగా ఉండి, వారి మాటలు పూర్తిగా విని, ఆ తర్వాత ఆలోచించి సమాధానం ఇవ్వాలి. ఇది మిమ్మల్ని మరింత ప్రశాంతంగా, తెలివిగా కనిపించేలా చేస్తుంది.అవసరం లేని విషయాల్లో జోక్యం చేసుకోకుండా, మౌనంగా ఉండటం వలన అనవసర వివాదాలకు, గొడవలకి దూరంగా ఉండేందుకు మౌనం ఎంతగానో ఉపయోగపడుతుంది. మౌనం పట్ల విశ్వాసం, గౌరవం ఉన్నవాళ్లకే మౌనం విలువ తెలుస్తుంది. ఆదిశంకరులు, విద్యారణ్యస్వామి, రామకృష్ణ పరమహంస, రమణమహర్షి, శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామి.. పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, మహనీయుల సందేశాలు, ఉపదేశాలు సాధకులకు మౌనం ... మితంగా.. మాట్లాడడం వలన అంత శక్తిని సాధించారు.

మన సనాతన సంప్రదాయంలో మహానుభావులుగా చెప్పుకునే వారు ప్రబోధాలను, ప్రవచనాలను మౌనంగానే ఆలకించి, అవగాహన చేసుకుని హృదయాల్లో నిక్షిప్తం చేసుకున్నారు. అలాంటి వారందరికీ మౌనసాధనే ప్రధాన సాధనమైంది.

పాపపరిహారార్థం నిర్దేశితమైన అయిదు శాంతుల్లో మౌనం ఒకటని పురాణాలు చెబుతున్నాయి. అవి- 1.జపం 2.మౌనం 3.పశ్చాత్తాపం 4.శాంతి 5.దానం

మౌనంగా ఉండటం వలన ఆలోచించడానికి, విషయాలను విశ్లేషించడానికి తగిన సమయం దొరుకుతుంది. దీనివల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మౌనంగా ఉండటం వలన ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.అయితే, అవసరమైనప్పుడు ఎంతవరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడాలి. ఇతరులను బాధ పెట్టే విధంగా మాట్లాడటం.... పరుష వచనాలు పలకడం .... అబద్ధాలాడటం, చాడీలు చెప్పడం... అసంబద్ధంగా ప్రేలాపనలు చేయడం- ఈ నాలుగూ నోటినుంచి వచ్చే దోషాలని చెబుతారు. వీటన్నింటికీ పరిహారం మౌనం. మౌనవ్రతం వల్ల ఈ నాలుగు దోషాలూ దరి చేరవు. మౌనంగా ఉన్నప్పుడు మనసును ధ్యానానికి, వైరాగ్యానికి అంకితం చేసినట్లయితే వారి జీవితానికి చరితార్థత ఏర్పడుతుంది. భగవంతుడికి అత్యంత ప్రీతిపాత్రమైన భాష మౌనమే. మనిషి మనుగడకు జీవనయాత్రకు శబ్దం ఎలా చోదక శక్తి అయిందో మౌనమూ అంతే! వినయం, శ్రవణం మౌనానికి అనుసంధానమైనప్పుడు.. అది విన్నవారికి గ్రహించే శక్తి పెరుగుతుంది. పాండవుల పురోహితుడు ధౌమ్యుడు ఉపదేశించిన సేవాధర్మనీతిని.... పాండవులు మౌనంగా, శ్రద్ధగా ఆలకించారు. విదురనీతి అంతా ధృతరాష్ట్రుడు విన్నదే. ...విశ్వామిత్రుడి యాగసంరక్షణార్థం వెళ్లినప్పుడు రామలక్ష్మణులు మహర్షి ఉపదేశమంతా మౌనంగా వింటూ ఆయన్ని అనుసరించారు. శిష్యుడి అభ్యుదయానికి.. రాణించడానికి.. మౌనమే ఎంతో దోహదం చేస్తుందని అలాంటి వారి ద్వారా తెలుస్తోంది.వానాకాలంలో కప్పలు బెకబెకమని అరుస్తాయి. పంచమ స్వరంలో మధురంగా పలికే కోయిల తనకిది సమయం కాదని మౌనంగా ఉండిపోతుంది. అలాగే మూరు?ల సభలో పండితుడైనవాడు మౌనంగానే ఉండిపోతాడు. అక్కడ మౌనమే పరమభూషణం. పరిశోధనలో ప్రవచన్నాన్ని వినే సందర్భంలో విజ్ఞత గలవాడు మౌనంగానే ఉంటాడు. మౌనం అలజడిని అశాంతిని అణచివేస్తుందంటారు బాపూజీ. మౌనంగా చేసే ప్రార్థనకు ఎంతో శక్తి.. మహిమ ఉంటాయి. మౌనంగా ఉన్నప్పుడు చుట్టూ జరిగే విషయాలను, ఎదుటివారి అభిప్రాయాలను గమనించడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇది కొత్త అవకాశాలను గుర్తించడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. కొన్నిసార్లు మనం మాట్లాడకుండా మౌనంగా ఉండటం వలన మన శక్తిని కూడదీసుకోవచ్చు. ఇది ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టడానికి, మరింత సమర్థవంతంగా పని చేయడానికి ఉపయోగపడుతుంది. మౌనం శ్వాసను తగ్గించి ఆయుష్షును పెంచుతుంది. మనిషికి మానసిక ఆరోగ్యం ప్రసాదిస్తుంది. ఆంతరిక శక్తిని వృద్ధిచేస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. యోగసూత్రాల్లో మౌనానికి ఇచ్చిన ప్రాధాన్యం ప్రశంసనీయమైనది. రజస్తమోగుణాలను తగ్గించి .. మౌనం సత్వగుణాన్ని పెంపొందింపజేస్తుంది. ముక్తికి ప్రధాన సోపానం మౌనమేనని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

# ప్రొటీన్ ఎక్కువ తీసుకుంటున్నారా..? అయితే ఈ సమస్యలు వస్తాయి.. జాగ్రత్త..!




మానవుని శరీరానికి ప్రోటీన్లు చాలా అవసరం. వీక్ గా ఉన్నప్పుడు కానీ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు గానీ డాక్టర్లు ప్రొటీన్లు ఉండే పదార్థాలు వాడాలని సూచిస్తారు. శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాల్లో ప్రోటీన్ ఒకటి. ప్రోటీన్ అమైనో ఆమ్లాలుగా విచ్ఛిన్నం కావడం వల్ల శరీరంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. దీనితో పాటుగా ఇది హార్మోన్లను నియంత్రిస్తుంది. అలాగే న్యూరోట్రాన్స్మిటర్లు, రోగనిరోధక పనితీరుకు కూడా చాలా అవసరమవుతుంది. అయితే ప్రొటీన్లు ఎక్కువగా వాడటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో తెలుసుకుందాం. ముఖ్యంగా ప్రొటీన్లు ఎక్కువగా కలిగిన ఆహారం తింటే బరువు తగ్గొచ్చని డాక్టర్లు చెబుతుంటారు. కానీ అలాంటి ఆహారం తిన్నప్పుడు స్వల్పంగా అయితే బరువు తగ్గుతారు.. కానీ భవిష్యత్ లో మళ్లీ బరువు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే శరీరంలో కొవ్వువలే ఎక్కువ ప్రోటీన్ నిల్వ ఉండటంతో.. అమైనో ఆమ్లాల పరిణామం పెరుగుతుంది. దీంతో మళ్లీ బరువు పెరిగేందుకు ఛాన్స్ ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జంతువులతో వచ్చే ప్రోటీన్ తీసుకుంటూ, ఆహారంలో పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ ఎక్కువగా ఉండే మొక్కల ఆహారాన్ని తీసుకోకపోతే.. మీకు మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉబ్బరం వంటి ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. అంతేకాకుండా ప్రోటీన్లు అధికంగా తీసుకోవడం వల్ల నోటి నుంచి దుర్వాసన వస్తుంది. ముఖ్యంగా కార్బోహైడ్రేట్లను బాగా తగ్గించినప్పుడు వాసన మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ లేని పాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటుంటే మీకు విరేచనాల సమస్య వచ్చే అవకాశం ఉంది.

అయితే ఒక వ్యక్తి వారి వయస్సు, లింగం, శరీర బరువు, శరీర కూర్పు, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి శారీరక శ్రమలో పాల్గొనకపోతే.. వారు వారి శరీర బరువులో కిలోగ్రాముకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మీరు రోజులో 1 గంట పాటు వ్యాయామాలు చేస్తే మీ శరీరంలోని 3 కిలోలకు 1.2 నుంచి 1.7 గ్రాముల ప్రోటీన్ ను తీసుకోవాలంటూ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# తిండి విషయంలో ఈ తప్పులు చేయొద్దు!

## మానవాళి ఆరోగ్యంపై తిండి అలవాట్ల ప్రభావం

## ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయంటున్న పరిశోధకులు

## మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన

మానవుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అనేక అంశాలలో తిండి అలవాట్లు కూడా ముఖ్యమైనవే. ఆహారపు అలవాట్లు వ్యక్తుల ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని పరిశోధకులు అంటున్నారు. తిండి విషయంలో చేసే కొన్ని తప్పులు చిన్నవే అయినా దీర్ఘకాలంలో చేటు చేస్తాయని, ప్రమాదకర జబ్బులకు దారితీస్తాయని చెబుతున్నారు. ఆహారం విషయంలో కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. అవేంటో చూద్దాం...

ఉదయం అల్పాహారం తినకుండా మధ్యాహ్న భోజనం పీకల దాకా లాగించడం

తిన్నవెంటనే పనిచేయడం

మంచినీరు తక్కువగా తీసుకోవడం

పిచ్చిపట్టినట్టుగా తినడం

నిర్దిష్ట సమయం అంటూ లేకుండా ఎప్పుడంటే అప్పుడు లంచ్ చేయడం.

మధ్యాహ్న భోజన సమయంలో కనీసం స్నాక్స్ అయినా తీసుకోకపోవడం

లంచ్ లో ఎప్పుడూ జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం

మధ్యాహ్నం భోజనం చేయాల్సిన సమయంలో టీ, కాఫీలు తాగడం

హడావిడిగా తినడం

పోషక విలువలున్న ఆహారానికి లంచ్ లో చోటివ్వకపోవడం

లంచ్ కు ఓ ప్రణాళిక అంటూ లేకపోవడం

మధ్యాహ్న భోజనంలో సమతుల ఆహారం తీసుకోకపోవడం

ఈ అలవాట్లన్నీ అప్పటికప్పుడేమీ ప్రభావం చూపవు, కానీ నిదానంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి మొదట్లో వీటి లక్షణాలు ఓ మోస్తరుగానే అనిపించినా, కాలక్రమంలో కోలుకోలేనంతగా నష్టం వాటిల్లుతుంది.

సరైన రీతిలో మధ్యాహ్న భోజనం చేయకపోతే శరీరం తగినంత మోతాదులో కీలక విటమిన్లను, ఖనిజలవణాలను స్వీకరించలేదు. అస్తవ్యస్త భోజన సమయాలు మొదట జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి. దాంతో ఉదరంలో జీర్ణరసాల ఉత్పత్తిలో సమతుల్యత ఉండదు. మొదట్లో చిన్న సమస్యలే అనుకున్నవి ఆ తర్వాత తీవ్రస్థాయికి చేరతాయి.

ప్రధానంగా, సక్రమమైన తిండి అలవాట్లు లేకపోతే మధుమేహం బారినపడే ముప్పు ఎక్కువ. సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం, మధ్యాహ్న భోజనం వరకు పరగడుపునే ఉండడం శరీరంలో ఇన్సులిన్ స్థాయులను కుదుపులకు గురిచేస్తాయి. దాంతో బ్లడ్ సుగర్ హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

ఇక, కొన్ని రకాల ఆహార పదార్థాలు క్యాన్సర్ కు దారితీస్తాయి. ఒబేసిటీతో పాటు 13 రకాల క్యాన్సర్లకు అనారోగ్యకర ఆహారమే కారణమని పరిశోధకులు గుర్తించారు. మెనింజియోమా, థైరాయిడ్, అడెనోకార్సినోమా, ఈసోఫేగస్, మల్టీపుల్ మైలోమా, కిడ్నీ, యూట్రస్, ఓవరీ, లివర్, గాల్ బ్లాడర్, ఉదరం, ప్యాంక్రియాస్, బ్రెస్ట్ క్యాన్సర్ లకు అనారోగ్యకరమైన తిండికి సంబంధం ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

మధ్యాహ్న భోజనంలో బలమైన పోషకాహారం తీసుకోకపోతే గుండె బలహీనపడుతుంది. అదే సమయంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఉప్పు మోతాదు మించరాదు. ప్రతిరోజు పెద్దవాళ్లు 2,300 ఎంజీ కంటే ఎక్కువ ఉప్పు తీసుకోరాదు. అయితే ప్రస్తుతకాలంలో ప్యాకేజ్డ్ ఫుడ్స్ రూపంలో మనకు తెలియకుండానే ఉప్పు అధికంగా తీసుకుంటున్నాం. ఆరోగ్యకరమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోడియం వినియోగాన్ని నియంత్రించవచ్చు.



మానస చౌదరి బోల్డ్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో స్టన్ చేసింది

# ఉర్ఫీ జావెద్ ని టాలీవుడ్ కి తెస్తున్నారా?

ఉర్ఫీ జావెద్ పరిచయం అవసరంలేని పేరు. బాలీవుడ్ లో సినిమాలు చేయలేదు. కానీ సోషల్ మీడియాలో ఎంతో ఫేమస్ . బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ని మించిన ఫాలోయింగ్ ఉర్ఫీ సొంతం అనడంలో ఎలాంటి సందేహం లేదు. వింతైన డిజైనర్ దుస్తుల్లో అందాల ప్రదర్శనలో తానో సంచలనం. డిజైనర్ దుస్తుల్లో రొడ్డెక్కిందంటే? అక్కడ ట్రాపిక్ జామ్ అవ్వాల్సిందే. ఇన్ స్టా హీటెక్కాల్సిందే. డ్యాష్ అండ్ డేరింగ్ గాళ్. తనదారికి అడ్డొస్తే సెలబ్రిటీలనే ఎదురిస్తుంది. నువ్వెంత అంటే నువ్వెంత అంటుంది. ఇలాంటి వివాదాలు అమ్మడి పేరిట చాలానే ఉన్నాయి. శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రా తో కూడా తగాదాకి దిగిన సంగతి తెలిసిందే. ఇలా ఇంత



ఫేమస్ అయినా అమ్మడికి బాలీవుడ్ లో మాత్రం ఇప్పటికీ అవకాశాలు రాలేదు. కొన్ని టీవీ షోలు..వెబ్ సిరీస్ లు చేసింది. సినిమా ఛాన్సలు మాత్రం రాలేదు. ఈ నేపథ్యంలో ఉర్ఫీ ని టాలీవుడ్ కి తీసుకొచ్చే బాధ్యతను ఓ దర్శక, నిర్మాత తీసుకున్నాడుట. ఉర్ఫీని హీరోయిన్ గా పెట్టి సినిమా తీస్తే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనతో ముంబై వైపు మళ్లినట్లు సమాచారం.

ఆ దర్శక, నిర్మాత వెనుక మరో దర్శకుడి హస్తం కూడా ఉందిట. సోషల్ మీడియాలో ఉర్ఫీ ఫాలోయింగ్ చూసే ఈ ఛాన్స్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి ఉర్ఫీని ఎలాంటి పాత్రలో చూపిస్తారో చూడాలి. ఉర్ఫీ కూడా అందాల ప్రదర్శనకు ఏమాత్రం వెనకడుగు వేయదు. ఆఫ్ ది స్క్రీన్ లో నే చిచ్చర పిడుగులా చెలరేగిన బ్యూటీ ఆన్ ది స్క్రీన్ పై ఆగుతుందా? ఆ దర్శక , నిర్మాతలిద్దరు కూడా హీరోయి న్లను అందంగా చూపించడంలో ఎక్స్ పర్ట్ లే.గతంలో కొన్ని బోల్డ్ అటెంప్ట్ లు చేసిన అనుభవం కూడా ఉంది. ఉర్ఫీ ఇమేజ్ కూడా ఈ నయా డైరెక్టర్లకు బాగానే వర్కౌట్ అవుతుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో? తేలాలి. అలాగే ఈ అవకాశం నిజమే అయితే? ఉర్ఫీ జావెద్ రియాక్షన్ ఎలా ఉంటుంది? అన్నది అంతే ఆసక్తికరం.



# నాగార్జునకు జోడీగా కత్రినా కైఫ్?

కింగ్ నాగార్జున కథానాయకుడిగా తమిళ దర్శకుడు రా కార్తీక్ ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఇది నాగార్జున 100వ చిత్రం కావడం విశేషం. ఎంతో మంది దర్శకుల్ని పరిశీలించి చివరిగా ఆ ఛాన్స్ కార్తీక్ కి ఇచ్చారు. దర్శకుడిగా పెద్దగా అనుభవం లేకపోయినా కథపై నమ్మకంతో కింగ్ ముందుకెళ్తున్నారు. స్టోరీ లైన్ ఏంటి? అన్నది ఇంతవరకూ బయటకు రాలేదు. కానీ ప్రీ ప్రొడక్షన్ పనులు మాత్రం వేగంగా జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో నాగార్జున కు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్ పేరు తెరపైకి వచ్చింది. ఇందులో హీరోయిన్ గా కత్రినా ను తీసుకునే ఆలోచనలో ఉన్నారట. కింగ్ రెగ్యులర్ చిత్రలకు భిన్నంగా ఉండే చిత్రమట. సినిమాను పాన్ ఇండియాలో ప్లాన్ చేస్తున్నారట. ఈనేపథ్యంలో మార్కెట్ పరంగా వర్కౌట్ అవ్వాలంటే? కత్రినా అయితే బాగుంటుందని మేకర్స్ ఇలా ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. మరి కత్రినా ఈ అవకాశం పట్ల ఎలా స్పందిస్తుందో చూడాలి.

కత్రినా కైఫ్ ఇప్పటికే టాలీవుడ్లో ఓ చిత్రం చేసింది. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన 'మల్లీశ్వరి' చిత్రంలో కెరీర్ ఆరంభంలో కత్రినా హీరోయిన్ గా నటించింది. ఆ కామెడీ ఎంటర్ టైనర్ మంచి విజయం సాధించింది. వెంకీతో పాటు క్యాట్ పెర్ఫార్మెన్స్ నవ్విస్తుంది. అలా అమ్మడు ఆనాడే తెలుగు ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయింది.

దీంతో తర్వాత కాలంలో తెలుగులో చాలా అవకాశాలు వచ్చాయి. చాలా మంది స్టార్ హీరోలతో ఛాన్సులొచ్చాయి. కానీ కత్రినా మాత్రం ఆ ఛాన్సులందుకోలేదు.బాలీవుడ్ లోనే హీరోయిన్ గా కొనసాగింది. మరి ఇప్పుడు 'కింగ్' చిత్రంలో అవకాశం పట్ల అమ్మడు ఎలా స్పందిస్తుందో చూడాలి. ప్రస్తుతం తెలుగు సినిమా పాన్ ఇండియాలో ఓ సంచలనం అన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలీవుడ్ తారలే దిగొచ్చి తెలుగు సినిమాలు చేస్తున్నారు. అలియాభట్, దీపికా పదుకొణే లాంటి భామలు తెలుగులో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఆ సక్సెస్ లతో పాన్ ఇండియాలో సంచలనమయ్యారు. ఈ నేపథ్యంలో కత్రినా కైఫ్ కూడా కంబ్యాక్ అవుతుందో చూడాలి.



ఆశు రెడ్డి బోల్డ్ న్యూ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారి పోయింది